# నేటినుంచి ఐఐటీ క్రీడా పోటీలు

**భువనేశ్వర్:** 54వ అంతర్ ఐఐటీ క్రీడా పోటీలకు వేదిక సిద్ధమైంది. స్థానిక భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) ఈ పోటీలకు ఆతిథ్యం కల్పిస్తుంది. ఆదివారం నుంచి ఈ పోటీలు ప్రారంభమవుతాయి. అంతర్ ఐఐటీ క్రీడా పోటీలు నిర్వహించడంలో రెండో తరం ఐఐటీ వర్గంలో స్థానిక ఐఐటీ తొలి సంస్థ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రి ప్రతాప్ చంద్ర షడంగి పోటీల్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. దేశ వ్యాప్తంగా 23 ఐఐటీల నుంచి 800 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేశారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Sun, 15 December 2019
https://epaper.sakshi.com/c/46891742